పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ విడుదల

జైనథ్, జనవరి 2 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పీఆర్టీయూ టీఎస్ 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణ కుమార్, తిరతోపు నరసింహ స్వామి, తహసీల్దార్ శ్యాం సుందర్‌రావ్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి, మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్, జడ్పీఎస్ఎస్ జైనథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్ది లక్ష్మన్న, సీఐ సాయినాథ్, ఎస్ఐ పురుషోత్తం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రావుత్ రవీందర్, ప్రధాన కార్యదర్శులు బాపురావ్, రాష్ట్ర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

పరారీలో ఉన్న రిమాండ్ ఖైదీ పట్టివేత

ఎదులాపురం, జనవరి 2 : పరారీలో ఉన్న రిమాండ్ ఖైదీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో చికిత్స పొందుతున్న లైంగికదాడి, పోక్సో కేసులో రిమాండ్ ఖైదీ కొమ్ము ఆకాశ్ (19) బుధవారం అర్ధరాత్రి పారిపోయాడు. నిర్మల్ జిల్లా ఏఆర్ ఎస్ఐ ఉయిక లాలు ఇచ్చినా ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. మావల ఐడీ పార్టీ పోలీసులు గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కొమ్ము ఆకాశ్‌ను అరెస్టు చేశారు.

కారును ఢీకొన్న లారీ

- ప్రాణాలతో బయటపడ్డ దంపతులు

ఎదులాపురం, జనవరి 2 : మావల సమీపంలోని హరిత వనం ఎదుట జాతీయ రహదారిపై గురువారం పెను ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తు మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన దంపతులు ప్రాణాలతో బయటపడ్డారు. వివరాలిలా ఉన్నాయి.. చంద్రపూర్‌కు చెందిన దంపతులు కారులో హైదరాబాద్ వైపు వెళుతున్నారు. వెనుక నుంచి వచ్చిన లారీ కారును స్వల్పంగా ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై గింగిరాలు తిరుగుతూ రహదారి మధ్యలో నిలిచిపోయింది. ప్రమాదానికి కారణమైన లారీడ్రైవర్ వెంటనే తేరుకొని బ్రేకులు వేయడంతో ఆ లారీ కారు వద్దకు వెళ్లి ఆగిపోయింది. అయితే ఈ ప్రమాదంలో కారు మాత్రం దెబ్బతింది. ప్రాణాలతో బయటపడడంతో దంపతులు ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డుపై నిలిచిపోయిన కారును లారీ ఏమాత్రం వేగంగా ఢీకొన్న ఆ దంపతులు దుర్మరణం పాలయ్యేవారు. ఈ విషయమై మావల ఎస్ఐ విష్ణువర్ధన్‌ను విచారించగా దంపతులకు పెద్దగా గాయాలు కాలేదని పేర్కొన్నారు.

మద్యానికి బానిసై యువకుడి మృతి

బజార్‌హత్నూర్, జనవరి 2 : మండలంలోని గిర్నూర్ గ్రామానికి చెందిన యువకుడు షారుఖ్ (28) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి మృతి చెందాడు. బజార్‌హత్నూర్ మండలంలో గిర్నూర్ గ్రామానికి చెందిన షారుఖ్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని పొలాల్లో పురుగుల మందుతాగి మృతిచెందాడు. కుటుంబీకులు పోలీసులకు సమాచారం మివ్వగా పోలీసులు చేరుకొని శవాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు. షారుఖ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు యోగా శిక్షణ

బోథ్, జనవరి 2: బోథ్‌లోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. యోగ శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకు యోగా ప్రాముఖ్యత వివరించి విద్యార్థులతో ఆసనాలు వేయించారు. యోగా వల్ల శారీరక, మానసిక, బావోద్వేగ శక్తిస్థాయిలను మెరుగు పరుస్తుందన్నారు. దేహంలోకి నాడులు ఉత్తేజితమవు తాయని, దీర్ఘాయువు పెరుగుతుందన్నారు. మండలంలోని 10 ఆరోగ్య పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయని యోగా జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ప్రీతల్ రాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయండి

ఎదులాపురం, జనవరి 2 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద మిగిలిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజును యువజన సంఘాల సభ్యులు కోరారు. గురువారం కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈనెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కృష్ణ, గణేశ్, ప్రతాప్, సంతోష్, కౌన్సిలర్ అశోక్ పాల్గొన్నారు.

ఆలయానికి 'టైమింగ్ బెల్' అందజేత

కుభీర్, జనవరి 2 : విద్యుత్‌శాఖలో ఉద్యోగాలు చేస్తున్న కుభీర్‌కు చెందిన గడ్డం సతీశ్, ఠాకూర్ యోగేశ్, దేవీదాస్, జీవనోజీ గజేందర్, శివశంకర్ రూ.13వేల విలువ చేసే ఎల్ల్కిటికల్ పరికరం 'హిందూ టైమింగ్ బెల్' ను గురువారం శ్రీ విఠలేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డాక్టర్ బీ పెంటాజీ, రాజన్నకు అందజేశారు.

విద్యార్థినికి అభినందన

భైంసా, జనవరి, 2: పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఏపీ నగర్ పాఠశాలలో రాజేశ్వరి జిల్లాస్థాయి కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలువడంపై గురువారం కౌన్సిలర్ చందులాల్ పూలమాల శాలువాతో అభినందించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు అడెల్లు, శంకర్, సుచరిత, శిల్ప, శంకర్, అభినయ్, గిరినాథ్, భీంరావు, దిలీప్, తదితరులున్నారు.

బస్సు, బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

ముథోల్, జనవరి 2: మండలంలోని ఎడ్‌బిడ్-చించాల మధ్య ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనం ఢీకొనడంతో చించాలకు చెందిన దుడ్డు ఆనంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, తరోడా నుంచి ఎడ్‌బిడ్ వెళ్తున్న బస్సు చించాల శివారు నుంచి వస్తున్న బైకును ఢీకొనడంతో ఆనంద్‌కు తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సంజీవ్ పరిశీలించి వివరాలను సేకరించారు.

గంజాయి పట్టివేత

గంజాయి, నిందితునితో పోలీసులు

ఇచ్చోడ, జనవరి 2 : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నమ్మదగిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పద రీతిలో ఓ వ్యక్తి సంచితో వచ్చాడన్నారు. పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా సిరికొండ మండలంలోని సోంపల్లి గ్రామానికి రెడ్డి వారు మాధవ్ అని తెలిపాడన్నారు. అతడి వద్ద ఉన్న సంచిని పరిశీలించగా 4 కిలోల గంజాయి లభించిందన్నారు. గంజాయి విలువ రూ.లక్ష ఉంటుందని తెలిపారు. గంజాయి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- రెండో రోజుకు చేరుకున్న సమ్మె
- హమాలీల పట్టించుకోని ప్రభుత్వం

ఎదులాపురం : సమ్మె చేస్తున్న సివిల్ సప్లయి కార్మికులతో నాయకులు

బోథ్: నినాదాలు చేస్తున్న హమాలీలు

ఎదులాపురం, జనవరి 2: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై కార్మికులు సమ్మె బాట పట్టారు. కార్మికుల సమ్మె గురువారంతో రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. గతంలో సివిల్ సప్లయ్ కమిషనర్ గారు కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవోఅమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద జీవోను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికులకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె కొనసాగుతుందన్నారు. హమాలీ యునియన్ నాయకులు సలీం, మోసిన్, రాజేందర్, రమేశ్, పొచ్చన్న తదితరులున్నారు.

సారంగాపూర్, జనవరి 2 : మండలంలోని చించోలి(బి) సివిల్ సప్లయ్ గిడ్డింగి వద్ద హమాలీల సమ్మె రెండో రోజూ కొనసాగింది. హమాలీల సంఘం అధ్యక్షుడు పుండలిక్ మాట్లాడుతూ, హమాలీలకు బోనస్ రూ.7300 నుంచి రూ.10వేలు, హెల్త్‌కార్డులు కూడా ఇవ్వాలని, ప్రమాద బీమా కింద రూ.10లక్షలు, తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఇందులో హమాలీల సంఘం ఉపాధ్యక్షుడు సాయన్న, హమాలీలు పాల్గొన్నారు.

బోథ్/ఖానాపూర్, జనవరి 2 : బోథ్‌లోని పౌర సరఫరాల గోదాం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు షేక్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 6ను అమలు చేయాలన్నారు. క్వింటాలుకు రూ.26 నుంచి రూ.29 వరకు హమాలీ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఆశన్న, ప్రశాంత్, అల్మాస్, శేఖర్, రవి, మహేశ్, లింగన్న, సాయి పాల్గొన్నారు. అలాగే ఖానాపూర్ పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ఏఐటీయూసీ అధ్వర్యంలో హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఇక్కడ ఏఐటీయూసీ జిల్లా నాయకులు చారి, రమేశ్, హమాలీ సంఘం అధ్యక్షుడు పిట్టల భీమేశ్, నర్సయ్య, గంగాధర్, స్వామి ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ధరణి రాజేశ్

కేటీఆర్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న ధరణి రాజేశ్

ఉట్నూర్ రూరల్, జనవరి 2: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నట్లు రాజేశ్ తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపునపు కృషి చేయాలని సూచించారన్నారు. బీఆర్ఎస్వీ సభ్యత్వ నయోదు కార్యక్రమాన్ని చేప్పట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

నాగోబా జాతరను వైభవంగా జరుపుకుందాం

- కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా

నాగోబా ఆలయ అవరణలో పర్యటిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్‌అలం, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా

ఇంద్రవెల్లి, జనవరి 2: మెస్రం వంశీయులు జనవరి 28న నాగోబాకు నిర్వహించే మహా పూజలతో ప్రారంభం కానున్న నాగోబా జాతర ఉత్సవాలను వైభవంగా జరుపుకుందామని కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా అన్నారు. గురువారం మండలంలోని కెస్లాపూర్ నాగోబా దర్బార్‌హాల్‌లో జిల్లా స్థాయిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతోపాటు ఐటీడీఏ పరిధిలోని అధికారులు, పోలీస్ శాఖ, దేవాదాయ శాఖ అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు నిర్వహించే నాగోబా జాతరకు తరలివచ్చే భక్తులకు అనుగుణంగా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ ఎస్పీ గౌస్‌అలం, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, మెస్రం వంశీయులు, తదితరులున్నారు.

నాగోబా జాతరకు శ్రీకారం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మెస్రం వంశీయులు కేస్లాపూర్ గ్రామానికి చేరుకొని రాత్రి గ్రామంలోని పూరాతన నాగోబా దేవస్థానం (మురాడి)లో పూజలు చేశారు. రాత్రి కనిపించిన నెలవంకకు సంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, చిన్నుపటేల్, బాజీరావ్‌పటేల్, లింబారావ్‌పటేల్, మెస్రం పెద్దలు, వంశీయులు పాల్గొన్నారు.

అధికారులు అభివృద్ధికి కృషి చేయాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

కలెక్టర్‌కు పూలమొక్క అందజేస్తున్న అదనపు ఎస్పీ

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 2: నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా అధికారులు, పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్‌ను కలిసి పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నూతన సంవత్సరంలో జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు. కాగా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవో ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు నోటుపుస్తకాలు అందించారు. ఇక్కడ టీఎన్జీవో అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఏఈవో యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, హెచ్‌డబ్లుఓ జిల్లా అధ్యక్షుడు బోనగిరి సుజయ్, నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రవి, సంతోష్, మోహన్‌రెడ్డి, రవిరాజ్, సుధాకర్, నర్సయ్య, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, రమణ, రాఘవేంద్ర, శ్రీవాణి, ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అదనపు ఎస్పీ

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,2: నిర్మల్‌కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లాకు వచ్చిన సబ్‌డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యకర్త పాడె మోసిన జాన్సన్ నాయక్

కార్యకర్త పాడె మోస్తున్న జాన్సన్ నాయక్

ఉట్నూర్, జనవరి 2 : బీఆర్ఎస్ కార్యకర్త భీంరావు చనిపోయిన విషయం తెలుసుకున్న ఆ పార్టీ ఖానాపూర్ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ పాడె మోశారు. గురువారం పట్టణంలోని బోయవాడకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భీంరావు అకాల మరణం చెందడంతో ఈ విషయం తెలుసుకున్న ఆయన తోటి కార్యకర్తలతో కలిసి పాడే మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఎదులాపురం, జనవరి 2 : ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ కాలానికి చెందిన యువకుడు ఇంతియాజ్ ఖాన్(35) అదృశ్యమైనట్లు గురువారం కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి ప్రార్థనకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. దీంతో బంధువుల ఇండ్లల్లో కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో అతని తల్లి జరీనా ఖానం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ట్రాఫిక్ సమస్యలపై సమావేశం

ఎదులాపురం, జనవరి 2 : మున్సిపల్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అలాగే వార్డు కౌన్సిలర్లతో సలహాలు, సూచన లు తీసుకున్నారు. సమావేశంలో కలెక్ట ర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శం కర్, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, మున్సిపల్ కమిషనర్ సీ వీఎన్ రాజు, అధికారులున్నారు.

బ్రెయిలీ జయంతిని విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 2: అంధుల కోసం ప్రత్యేక లిపిని కనుగొన్న లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు ఈనెల 4 న కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీడబ్లూవో ఫైజాన్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని అంధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్జీయూకేటీ ఓఎస్‌డీగా ప్రొఫెసర్ మురళీదర్శన్ నియామకం

బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ మురళీదర్శన్

బాసర, జనవరి 2 : బాసర ఆర్జీయూకేటీ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్‌డీ)గా ప్రొఫెసర్ మురళీదర్శన్ నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీ విజన్‌ని సాధించేందుకు ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి పని చేస్తానని అన్నారు. వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ, మురళీదర్శన్ అనుభవం, అకడమిక్ ఎక్స్‌లెన్స్ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ముథోల్, జనవరి 2 : గ్రామంలోని ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ మల్లేశ్ అన్నారు. గురువారం ముథోల్‌లోని నయాబాదిలో దుకాణ దారులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

పేద కుటుంబానికి బీఆర్ఎస్ నేత చేయూత

హైదరాబాద్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రామ్ కిషన్ రెడ్డి

కుంటాల, జనవరి 2: కుంటాల మండల కేంద్రానికి చెందిన బిడుదల గజేందర్ భార్య అనూష డెలివరీ కోసం నిర్మల్‌లోని ఓ దవాఖానలో చేర్పించారు. బేబీ డెలివరీ అయిన సమయంలో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు చొరవతో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, డాక్టర్ చైతన్యకు చెందిన హైదరాబాద్‌లోని ఆరెంజ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బాధిత మహిళకు ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రామ్ కిషన్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ తదితరులు హైదరాబాద్‌లో బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ శివకృష్ణ

బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ డాక్టర్. శివకృష్ణ

ఎదులాపురం/బోథ్, జనవరి 2: బోథ్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ శివకృష్ణను నియమిస్తూ టీజీటీడబ్ల్యూఆర్ఈఐ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 మందికి ప్రమోషన్లు ఇస్తూ డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ ఇటీవల ఆమోదం తెలిపింది. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి శివకృష్ణ ఒక్కరికే అవకాశం లభించింది. కెమిస్ట్రీ లెక్చరర్‌గా ఉన్న డా.శివకృష్ణ గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కార్మికులకు దుప్పట్ల పంపిణీ

కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం

ఖానాపూర్, జనవరి 2: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఎన్ఆర్ఐ పన్నాల జనార్దన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్మికుల సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది ఉన్నారు.

వందశాతం ఇంటి పన్నులు చెల్లించాలి

దిలావర్‌పూర్ జనవరి 2: గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచి వంద శాతం ఇంటి పన్నులు చెల్లించేలా చూడాలని ఎంపీడీవో అరుణరాణి అన్నారు. బుధవారం మండలంలోని సిర్గాపూర్ బన్సపల్లీ, సాంగ్వీ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇక్కడ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

దస్తురాబాద్, జనవరి 2 : విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని తల్లిదండ్రులకు ఆర్‌బీఎస్‌కే డాక్టర్ నాగరాజు సూచించారు. మండలంలోని పెర్కపల్లెలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఇక్కడ హెచ్ఎం వెంకట్రాజం, ఉపాధ్యాయులు రాధిక,విద్యార్థులున్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, జనవరి 2: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌లో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 4వ శనివారంలోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. 6న జరిగే డెమోకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని, వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 2 : నిర్మల్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 5నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే నిర్మల్ ఉత్సవ కార్యక్ర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా స్టేజీ, స్టాల్స్, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కల్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీవైఎస్‌వో శ్రీకాంత్, కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసీల్దార్ రాజు తదితరులున్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

ఎదులాపురం, జనవరి 2 : జిల్లాలో పదో తరగతిలో గత సంవత్సరం 93 శాతం వచ్చిందని, ఈయేడు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని డీఈవో టీ ప్రణీత తెలిపారు. గురువారం డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 2024-25 సంవత్సరంలో దాదాపు పది వేల డెబ్భై ఏడు మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుంచి ప్రత్యేక తరగతులు ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షల కంటే ముందే విద్యార్థులను సన్నద్ధం చేయడంతోపాటు వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఫ్లాగ్‌డే కోసం విరాళం అందజేత

ఎదులాపురం, జనవరి